# ఆదికాండము 17 వ అధ్యాయము

## అబ్రామునకు దేవునికి మధ్య నిబంధన

1 అబ్రాము తొంబదితొమ్మిది యేండ్లవాడైనప్పుడు యెహోవా అతనికి ప్రత్యక్షమై-నేను సర్వశక్తిగల దేవుడను; నా సన్నిధిలో
నడుచుచు నిందారహితుడవై యుండుము. 2నాకును నీకును మధ్య నా నిబంధనను నియమించి నిన్ను అత్యధికముగా అభివృద్ధి
పొందించెదనని అతనితో చెప్పెను. 3అబ్రాము సాగిలపడియుండగా దేవుడతనితో మాటలాడి-ఇదిగో నేను నియమించిన నా నిబంధన
నీతో చేసి యున్నాను; 4నీవు అనేక జనములకు తండ్రివగుదువు. 5మరియు ఇకమీదట నీ పేరు అబ్రాము అనబడదు; నిన్ను అనేక
జనములకు తండ్రినిగా నియమించితిని గనుక నీ పేరు అబ్రాహాము(అనేకులకు తండ్రి) అనబడును. 6 నీకు అత్యధికముగా సంతానవృద్ధి
కలుగజేసి నీలోనుండి జనములు వచ్చునట్లు నియమించుదును, రాజులును నీలోనుండి వచ్చెదరు.

**Chapter 17:** ***God renews the covenant with Abram.*** 17:1 And when Abram was ninety years old and
nine, the LORD appeared to Abram, and said unto him, I *am* the Almighty God; walk before me, and be thou perfect. 17:2 And I
will make my covenant between me and thee, and will multiply thee exceedingly. 17:3 And Abram fell on his face: and God
talked with him, saying, 17:4 As for me, behold, my covenant *is* with thee, and thou shalt be a father of many nations. 17:5
Neither shall thy name any more be called Abram, but thy name shall be Abraham; for a father of many nations have I made thee.
17:6 And I will make thee exceeding fruitful, and I will make nations of thee, and kings shall come out of thee.

## ప్రతి మగవాడును సున్నతి పొందవలెను

7 నేను నీకును నీ తరువాత నీ సంతానమునకును దేవుడనై యుండునట్లు, నాకును నీకును, నీ తరువాత వారి తరములలో నీ
సంతతికిని మధ్య నా నిబంధనను నిత్యనిబంధనగా స్థిరపరచెదను. 8నీకును నీ తరువాత నీ సంతతికిని నీవు పరదేశివైయున్న దేశమును,
అనగా కనానను దేశమంతటిని నిత్యస్వాస్థ్యముగా ఇచ్చి వారికి దేవుడనై యుందునని అతనితో చెప్పెను. 9మరియు దేవుడు-నీవును, నీవు
మాత్రమే గాక నీ తరువాత వారి తరములలో నీ సంతతియు నా నిబంధనను గైకొనవలెను. 10నాకును నీకును నీతరువాత నీ సంతతికిని
మధ్య మీరు గైకొనవలసిన నా నిబంధన యేదనగా-మీలో ప్రతి మగవాడును సున్నతి పొందవలెను. 11మీరు మీ గోప్యాంగచర్మమున
సున్నతి పొందవలెను. అది నాకు నీకు మధ్య నున్న నిబంధనకు సూచనగా ఉండును. 12ఎనిమిది దినముల వయస్సుగలవాడు, అనగా
నీ యింట పుట్టినవాడైనను, నీ సంతానము కాని అన్యునియొద్ద వెండితో కొనబడినవాడైనను, మీ తరములలో ప్రతి మగవాడు మీలో
సున్నతి పొందవలెను. 13నీ యింట పుట్టినవాడును నీ వెండితో కొనబడినవాడును, తప్పక సున్నతి పొందవలెను. అప్పుడు నా నిబంధన
మీ శరీరమందు నిత్య నిబంధనగా ఉండును. 14సున్నతి పొందని మగవాడు, అనగా ఎవని గోప్యాంగ చర్మమున సున్నతి చేయబడదో
అట్టివాడు తన జనులలోనుండి కొట్టివేయబడును. వాడు నా నిబంధనను మీరియున్నాడని అబ్రాహాముతో చెప్పెను.

***Circumcision instituted.*** 17:7 And I will establish my covenant between me and thee and thy seed after thee in their
generations for an everlasting covenant, to be a God unto thee, and to thy seed after thee. 17:8 And I will give unto thee, and to
thy seed after thee, the land wherein thou art a stranger, all the land of Canaan, for an everlasting possession; and I will be their
God. 17:9 And God said unto Abraham, Thou shalt keep my covenant therefore, thou, and thy seed after thee in their generations.
17:10 This *is* my covenant, which ye shall keep, between me and you and thy seed after thee; Every man child among you shall
be circumcised. 17:11 And ye shall circumcise the flesh of your foreskin; and it shall be a token of the covenant betwixt me and
you. 17:12 And he that is eight days old shall be circumcised among you, every man child in your generations, he that is born in
the house, or bought with money of any stranger, which *is* not of thy seed. 17:13 He that is born in thy house, and he that is
bought with thy money, must needs be circumcised: and my covenant shall be in your flesh for an everlasting covenant. 17:14
And the uncircumcised man child whose flesh of his foreskin is not circumcised, that soul shall be cut off from his people; he
hath broken my covenant.

## శారయి పేరు శారాగా మార్పు

15మరియు దేవుడు-నీ భార్యయైన శారయి పేరు శారయి అనవద్దు; ఏలయనగా ఆమె పేరు శారా(రాజకుమారి) 16నేనామెను
ఆశీర్వదించి ఆమెవలన నీకు కుమారుని కలుగజేసెదను; నేనామెను ఆశీర్వదించెదను; ఆమె జనములకు తల్లియై యుండును; జనముల
రాజులు ఆమె వలన కలుగుదురని అబ్రాహాముతో చెప్పెను. 17అప్పుడు అబ్రాహాము సాగిలపడి నవ్వి- నూరేండ్లవానికి సంతానము
కలుగునా? తొంబదియేండ్ల శారా కనునా? అని మనస్సులో అనుకొనెను. 18అబ్రాహాము- ఇష్మాయేలు నీ సన్నిధిని బ్రదుక
నను గ్రహించుము అని దేవునితో చెప్పగా 19దేవుడు- నీ భార్యమైన శారా నిశ్చయముగా నీకు కుమారుని కనును; నీవతనికి ఇస్సాకు

(నవ్వు) అను పేరు పెట్టుదువు; అతని తరువాత అతని సంతానముకొరకు నిత్యనిబంధనగా నా నిబంధనను అతనితో స్థిరపరచెదను.
20 ఇష్మాయేలునుగూర్చి నీవు చేసిన మనవి నేను వింటిని. ఇదిగో నేనతనిని ఆశీర్వదించి అతనికి సంతానాభివృద్ధి కలుగజేసి
అత్యధికముగా అతని విస్తరింపజేసెదను; అతడు పంన్నెదుమంది రాజులను కనును; అతనిని గొప్ప జనముగా చేసెదను; 21అయితే
వచ్చు సంవత్సరము ఈ కాలమందు శారా నీకు కనబోవు ఇస్సాకుతో నా నిబంధనను స్థిరపరచెదనని చెప్పెను. 22దేవుడు అబ్రాహాముతో
మాటలాడుట చాలించిన తరువాత అతని యొద్దనుండి పరమునకు వెళ్లెను.

***Sarai's name changed, Isaac promised.*** 17:15 And God said unto Abraham, As for Sarai thy wife, thou shalt not call her name Sarai, but Sarah *shall* her name *be.* 17:16 And I will bless her, and give thee a son also of her: yea, I will bless her, and she shall be *a mother* of nations; kings of people shall be of her. 17:17 Then Abraham fell upon his face, and laughed, and said in his heart, Shall *a child* be born unto him that is an hundred years old? and shall Sarah, that is ninety years old, bear? 17:18 And Abraham said unto God, O that Ishmael might live before thee! 17:19 And God said, Sarah thy wife shall bear thee a son indeed; and thou shalt call his name Isaac: and I will establish my covenant with him for an everlasting covenant, *and* with his seed after him. 17:20 And as for Ishmael, I have heard thee: Behold, I have blessed him, and will make him fruitful, and will multiply him exceedingly; twelve princes shall he beget, and I will make him a great nation. 17:21 But my covenant will I establish with Isaac, which Sarah shall bear unto thee at this set time in the next year. 17:22 And he left off talking with him, and God went up from Abraham.

## అబ్రాహాము యింటిలోని పురుషులందరును సున్నతి పొందుట

23అప్పుడు అబ్రాహాము తన కుమారుడైన ఇష్మాయేలును, తన యింట పుట్టిన వారినందరిని, తన వెండితో కొనబడినవారినందరిని,
అబ్రాహాము ఇంటి మనుష్యులలో ప్రతివానిని పట్టుకొని దేవుడు తనతో చెప్పిన ప్రకారము ఆ దినమందే వారి వారి గోప్యాంగచర్మమున
సున్నతి చేసెను. 24అబ్రాహాము గోప్యాంగచర్మము సున్నతి చేయబడినప్పుడు అతడు తొంబది తొమ్మిది యేండ్లవాడు. 25 అతని
కుమారుడైన ఇష్మాయేలు గోప్యాంగచర్మము సున్నతి చేయబడినప్పుడు అతడు పదుమూడేండ్లవాడు. 26 ఒక్కదినమందే అబ్రాహామును
అతని కుమారుడైన ఇష్మాయేలును సున్నతి పొందిరి. 27అతని యింట పుట్టినవారును అన్యునియొద్ద వెండితో కొనబడినవారును అతని
యింటిలోని పురుషులందరును అతనితో కూడ సున్నతి పొందిరి.

***Abraham and his family are circumcised.*** 17:23 And Abraham took Ishmael his son, and all that were born in his house, and all that were bought with his money, every male among the men of Abraham's house; and circumcised the flesh of their foreskin in the selfsame day, as God had said unto him. 17:24 And Abraham *was* ninety years old and nine, when he was circumcised in the flesh of his foreskin. 17:25 And Ishmael his son *was* thirteen years old, when he was circumcised in the flesh of his foreskin. 17:26 In the selfsame day was Abraham circumcised, and Ishmael his son. 17:27 And all the men of his house, born in the house, and bought with money of the stranger, were circumcised with him.